


## గురుభక్తి

అవధాని మేష్టారితో కలసి మొత్తం పదిహేనుమంది బయలుదేరాం ప్రక్కనున్న పల్లెటూరికి వయోజన విద్యావ్యాప్తికోసం. మొదటి రెండు రోజులు గ్రామంలో తిరిగి వయోజనులందరిని రాత్రిపూట మా క్యాంపుకు రమ్మని ప్రచారంచేసాం. మేం పాటించవలసిన విధులన్ని చెపుతూ అఖరున "మీరు అంజనేయునివలె చూచి రమ్మంటే కాల్చిరావాలి" అన్నారు నవ్వుతూ అవధాని మేష్టారు ఛలోక్తిగా. ప్రతిరోజు క్యాంపులో చాల హుషారుగా నే వుంటోంది. వయోజనులు చాలమంది ఉత్సాహంతో వస్తున్నారు. ఇలా సాగుతుండగా ఒకరోజు మధ్యాహ్నం రావుని శర్మని "సిజర్సు పేకెట్" తెమ్మని పంపారు మేష్టారు. వాళ్ళు బజారుకెళ్లి ప్యాకెట్ తీసికొనివచ్చారు. మేష్టారు పేకెట్ విప్పిచూసేటప్పటికి అందులో రెండు సిగరెట్లు తక్కువగా వున్నాయి. ఇదేమిటోయ్ అన్నారు అవధానిగారు రావు, శర్మలను చూచి. వాళ్లిద్దరూ నవ్వుతూ "మీరు చెప్పినట్లే చూసి రమ్మంటే కాల్చి వచ్చేమ"న్నారు. మేష్టారు పక్కున నవ్వి "బలే! పరమానందయ్య శిష్యుల్లా వున్నారే!" అన్నారు. అప్పుడు నేను "అయితే పరమానందయ్య మీరే!" నన్నాను. మా క్యాంపర్సంతా ఒకటే నవ్వు. మేష్టారు కూడ మాతోపాటే శృతికలిపేశారు. ఒక పావుగంటసేపు మా క్యాంపు 'నవ్వులమందిరం' అయిపోయిందంటె నమ్మండి! సి. హెచ్. శ్రీరామమూర్తి

## రిఫ్రెష్‌మెంట్ రూమ్

ఒకసారి మా సుందరం అన్నయ్యా, వాడి స్నేహితుడు యిద్దరూ కలసి ప్రయాణం కడ్తుంటే "ఎక్కడికన్నయ్యా ప్రయాణం?" అని అడిగా. "ఆ ఏమిలేదు నా స్నేహితుడు రామారావు ఎప్పుడూ కాకినాడ పట్టణము చూడలేదట, చూపించివద్దామని బయల్దేరా" అన్నాడు. ప్రయాణంకోసం మా సుందరం అన్నయ్య ఏదో కాస్త కాలేజీలో చదువుచున్నాడు కాబట్టి ప్యాంట్ చొక్కా, చలవద్దాలు వగైరాపెట్టి టీప్‌టాప్‌గా తయారైతే, వాడి స్నేహితుడు రామారావు, నేను ఏదో చిన్నసైకిల్ షాపు ఓనర్ (యజమానిని)గదా నాకెందుకీ షోకులు అని వూరుకోక, వాడు కూడా సుందరంలాగే తయారై, వాడితో బాటు కాకినాడ ప్రయాణానికి బయల్దేరాడు. మొత్తానికి ఇద్దరూ బయల్దేరి అత్తిలిలో ఎక్కి నిడదవోలుస్టేషనులో దిగారు. మళ్ళీ కాకినాడ వెళ్ళేబండి వచ్చేవరకు కాలక్షేపంకోసం సుందరం అన్నయ్య ఒక ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కొన్నాడట. ఇంతలో స్టేషనులో హఠాత్తుగా సుందరం అన్నయ్యకు వాడి పాతస్నేహితు డొకడు కలిస్తే, వాడి చేతిలోవున్న సంచీ, పేపరు రామారావుకిచ్చి "నీవు యివి రెండూ పట్టుకొని వుండు. మేం యిప్పుడే బజార్లోకెళ్ళి వస్తాం" అని యిద్దరు బజారులోకెళ్ళారట. రామారావు కేమీ ఉబుసుపోక చేతిలోవున్న పేపరు తిప్పి బొమ్మలు చూస్తూ కూర్చున్నాడట. ఇంతలో ఎవరో జంటిల్‌మెన్ ఒకడు వచ్చి రామారావుతో "ఏమండీ! యిచ్చట రిఫ్రెష్‌మెంటురూమ్ ఎక్కడ ఉన్నదండీ" అన్నాడట. మనవాడికి ఏమీ అర్ధంగాక, ఊరికే వుండటమెందుకనుకొని అటు చేయిజాచి "మరుగుదొడ్డి" వైపుజూపి "అదుగోనండి అక్కడవున్నదండీ" అన్నాడట. ఆ ఆగంతకుడు అంతదూరము వెళ్ళి, మళ్ళీ తిరిగివచ్చి "ఏమండీ అక్కడ ఏమియు లేదండి" అన్నాడట. అప్పుడు మన రామారావు ఆ ఆగంతకుడిని ఆ మరుగుదొడ్డిదగ్గరకు తీసుకొళ్ళి "ఇదుగోండి ఇందులో పురుషులు, ఇందులో స్త్రీలు వెళ్తారు. ఇదిగో మీరు అడిగింది" అని అన్నాడట. ఆ ఆగంతకుడు నిర్ఘాంతపోయి తెల్లమొహంవేశాడట. మన రామారావు కూడా అతన్నిచూచి వీడూ తెల్లమొహం వేశాడట. ఇంతలో మా సుందరం అన్నయ్య అచ్చటకువచ్చి సంగతంతా కనుక్కొని ఆ ఆగంతకునితో "క్షమించండి, మావాడికి ఇంగ్లీషు తెలియదు" అని చెప్పి సర్దాడట. ఇల్లావుంటుంది చదువురానివాళ్ళు పోగ్గా అభినయిస్తే.

పట్నాల జయ

* * *

## బేడ్ లక్

నేను చిన్నప్పట్నుంచీ ఓ చిన్న సైంటిస్టునౌదామనుకొనేవాణ్ణి. అంచేత యింట్లోనే ఓ చిన్నలేబరేటరీ ఓపెన్ చేసాను. కనుక నాకు అవుసరంలేని